JAYABHERIDAILY.COM

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రభాత
# జయభేరి

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

మేడ్చల్ - మల్కాజిగిరి । శనివారం 21-02-2026

Medchal - Malkajgiri । Saturday 21-02-2026

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

Follow: jayabherinews

సంపుటి : 02 । సంచిక : 266

పేజీలు : 8 । వెల : 5

Vol. 02 । Issue 266 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?

సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?

మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!

ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..

డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...

"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889

call me

jayabheripaper@gmail.com





# "ఏఐ కౌన్సిల్"ను ఏర్పాటు చేయాలి

- దేశానికి ఒక "ఏఐ స్టార్టప్ విలేజ్"ను ఏర్పాటు చేయడానికి తెలంగాణ సిద్ధం
- పీఎంను కోరిన సీఎం రేవంత్

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 :**

కృత్రిమ మేధస్సు యావత్ ప్రపంచాన్ని తీవ్ర ప్రభావం చేస్తున్న నేపథ్యంలో జాతీయ స్థాయిలో జీఎస్టీ కౌన్సిల్, నీతి ఆయోగ్ తరహాలో "ఏఐ కౌన్సిల్"ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి ని కోరారు. అలాగే జాతీయ భద్రత, జాతీయ ప్రయోజనాలకు విఘాతం కలగకుండా ఉండేందుకు చట్టపరమైన రక్షణ చర్యలు రూపొందించే ప్రత్యేక "ఏఐ మంత్రిత్వ శాఖ"ను ఏర్పాటు చేయాలని సూచించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఇండియాఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ముఖ్యమంత్రి కీలకోపన్యాసం చేశారు. భారత ప్రభుత్వం సహకారంతో దేశానికి ఒక "ఏఐ స్టార్టప్ విలేజ్"ను ఏర్పాటు చేయడానికి తెలంగాణ సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐలో శరవేగంగా వస్తున్న మార్పుల నేపథ్యంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి నిరంతరం అభివృద్ధిని పర్యవేక్షించే "జాతీయ ఏఐ వార్‌రూమ్" ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. కేంద్రం అనుమతిస్తే అందుకు హైదరాబాద్ కేంద్రంగా వార్‌రూమ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఏఐ పురోగతిలో తెలంగాణతో భాగస్వామ్యం కావాలని సదస్సు ద్వారా ప్రపంచ నాయకులు, సాంకేతిక నిపుణులకు ముఖ్యమంత్రి ఆహ్వానం పలికారు. సామాజిక న్యాయ సాధనకు, పేదరిక నిర్మూలనకు ఏఐను శక్తివంతమైన సాధనంగా వినియోగించాల్సిన అవసరాన్ని ప్రధానంగా నొక్కిచెప్పారు. వేగంగా మారుతున్న సాంకేతిక యుగంలో ఏఐకి సంబంధించి ప్రతి ఏటా ఒక్కసారి జరిగే చర్చలు సరిపోవని పేర్కొంటూ, దేశంలోని వివిధ నగరాలలో సంవత్సరానికి రెండుసార్లు ఏఐ సమ్మిట్లు నిర్వహించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. జీపీయూ చిప్ తయారీ, గ్రీన్ ఎనర్జీ, డేటా స్టోరేజీ, కోర్ ల్యాంగ్వేజెస్ ఆధారిత సేవల వరకు ఏఐ చైన్ మొత్తం మీద భారతదేశం నాయకత్వం వహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అందుకు భారత్కు స్పష్టమైన రోడ్మ్యాప్ అవసరమని పేర్కొన్నారు. స్టార్టప్లకు మద్దతుగా నిలవడానికి, భారత యువత ప్రపంచ స్థాయి యూనికార్న్ సంస్థలుగా ఎదిగేందుకు ఏఐ రంగంలో ఏమాత్రం జాప్యం చేయకుండా పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏఐ కారణంగా ఉద్యోగాలు పోకుండా, వారికి మరిన్ని అవకాశాలు సృష్టించేలా సమగ్ర రీస్కిల్లింగ్ వ్యూహాలు అమలు చేయాలన్నారు. గత యంత్రాలు మానవ శారీరక శక్తి ఆధారంగా పనిచేయగా, ఆధునిక GPU చిప్లతో నడిచే ఏఐ వ్యవస్థలు విశ్లేషించడం, నిర్ణయించడం, సృష్టించడం, స్వతహాగా చర్యలు

...మిగతాది 2 లో

# ఉచిత పథకాలు దేశ ఆర్థికాభివృద్ధికి దెబ్బ

- సుప్రీంకోర్టు



**జయభేరి, హైదరాబాద్ :**

దేశంలో పెరుగుతున్న ఉచిత పథకాల సంస్కృతిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దేశ ఆర్థికాభివృద్ధిని దెబ్బతీసే విధంగా ఉచితాల పంపిణీ చేయడం సమంజసం కాదని వ్యాఖ్యనించింది. రాష్ట్రాలు ఉచితాలకంటే ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి పెట్టాలని సూచించింది. రాష్ట్రాలు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పనిచేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అన్నీ ఉచితంగా పంచుకుంటూపోతే అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్క పైసా మిగలదని పేర్కొంది. ఇది ఒక్క తమిళనాడు సమస్యే కాదని, అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని తెలిపింది. ఉచిత ఆహారం, సైకిళ్లు, విద్యుత్‌కు బదులు ఉపాధి సృష్టి కోసం కృషి చేయాలని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు సూచించింది. తమిళనాడు ఎన్నికల వేళ డీఎంకే ఉచిత విద్యుత్ ప్రతిపాదనపై దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.

...మిగతాది 2 లో

# మేడ్ ఇన్ ఇండియా గ్లాసెస్



**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 :**

భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో వేగవంతమైన పురోగతి మధ్య, ఒక కొత్త, ఆసక్తికరమైన ఆవిష్కరణ ఉద్భవించింది. ఇటీవల, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇండియా భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో వేగవంతమైన పురోగతి మధ్య, ఒక కొత్త, ఆసక్తికరమైన ఆవిష్కరణ ఉద్భవించింది. ఇటీవల, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ఒక ప్రత్యేకమైన స్మార్ట్ గ్లాసెస్ ధరించి కనిపించారు. సర్వమ్ కేజ్ అని పిలిచే ఈ గ్లాసెస్‌ను భారతీయ స్టార్టప్ సర్వమ్ ఏఐ అభివృద్ధి చేసింది. ఇవి సాధారణ గ్లాసెస్ కాదు, కానీ మానవుడిలా తక్షణమే వినగల, అర్థం చేసుకుని స్పందించగల స్మార్ట్ పరికరం. ఈ సాంకేతికత భవిష్యత్తులో మన దైనందిన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారబోతోందని సూచిస్తుంది. సర్వం కేజ్ లాంటి స్మార్ట్ గ్లాసెస్ భవిష్యత్తులో మన జీవితాలను గణనీయంగా మార్చగలవని నిపుణులు భావిస్తున్నారు. ఈ సాంకేతికత ప్రజల పనిని సులభతరం చేస్తుంది. సమయాన్ని ఆదా చేస్తుంది. విద్యలో, విద్యార్థులు దీనిని నేర్చుకోవడానికి ఉపయోగించవచ్చు. ఆరోగ్య సంరక్షణలో, వైద్యులు రోగి సమాచారాన్ని తక్షణమే యాక్సెస్ చేయగలరు. వ్యాపారంలో, ఇది ప్రజలు వేగంగా నిర్ణయాలు

...మిగతాది 2 లో

# యువతకు ఉచిత ఆన్లైన్ కోచింగ్ అందించే లక్ష్యం

- హరీష్ అన్న ఉద్యోగ యాప్ ప్రారంభం

**జయభేరి, సిద్దిపేట :**

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు శుక్రవారం హరీష్ అన్న ఉద్యోగ యాప్‌ను ప్రారంభించారు. హరీష్ రావు మాట్లాడుతూ మెడికల్ పారామెడికల్ కాలేజీలు, ఐటీ టవర్తో సిద్దిపేటను అతిపెద్ద ఎడ్యుకేషనల్ హబ్గా మార్చుకున్నాం. వత కేవలం ఉద్యోగాలు చేసేవారిగానే కాకుండా నలుగురికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని అన్నారు. సెల్ ఫోన్లు, ఇతర వ్యసనాలకు బానిస కాకుండా కష్టపడి చదివితే జీవితాంతం సుఖపడతారు. పట్టుదల ఉంటే పేదరికం అడ్డుకాదని..టైలర్, ఆటో డ్రైవర్ల పిల్లలు డాక్టర్లై నిరూపించారు. హైదరాబాద్ వెళ్లి వేలు ఖర్చుపెట్టే బదులు..ఈ ఉచిత యాప్ను వాడుకుంటే మీ జీవితాలకు ఇదే గేమ్ చేంజర్, ఏ పని చేసినా దాంట్లో మంచి ఫలితాలు వచ్చినప్పుడే సంతృప్తి కలుగుతుంది. ఈ యాప్ ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చరిత్ర ఉంది. ఇక్కడ కేసీఆర్ చదువుకున్నారు. ఒక రాష్ట్రాన్ని సాధించిన నాయకున్ని అందించిన కాలేజ్. ఈ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అందించిన కాలేజ్ ఇది.

...మిగతాది 2 లో

# భూపాలపల్లి జిల్లా కోర్టులో ఏసీబీ అధికారులు రైడ్స్



**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి :**

జిల్లా కోర్టులో ఏసీబీ దాడులు కలకలం రేపాయి. ముగ్గురు కోర్టు సిబ్బంది రూ. 5 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. పాలకుర్తి సాయి చరణ్ (స్టెనోగ్రాఫర్), పున్నం రజిత, కొమ్ము సునీతలు పట్టుబడ్డారు. సర్టిఫైడ్ కాపీ ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేయగా సీహెచ్ గోపాలరావు అనే న్యాయవాది ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో రైడ్స్ జరిపిన ఏసీబీ అధికారులు ముగ్గురిని పట్టుకున్నారు.




2 లో

# ప్రజలను సోమరులుగా చేస్తున్నారా ?

# అమరావతిని ఏఐ సిటీగా తీర్చిదిద్దుతాం

- క్వాంటం-ఏఐ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌళిక వసతుల అభివృద్ధి కల్పించే దిశగా ఏడు ఒప్పందాలు
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ - 2026లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




2 లో

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 :**

ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. పలు కీలక ఒప్పందాలు చేసుకున్నారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ కృత్రిమ మేధ కేంద్రంగా మార్చేందుకు తన ప్రణాళికలను వివరించారు. రాష్ట్రాన్ని సాంకేతిక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఆయన పలు అంతర్జాతీయ ఐటీ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ పర్యటనలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడేలా ఏడు కీలక ఒప్పందాలను కుదుర్చుకున్నారు.ఈ సమ్మిట్‌లో కుదిరిన అత్యంత కీలకమైన ఒప్పందాల్లో ఐబీఎమ్ సంస్థతో కుదిరిన ఒప్పందం ఒకటి. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీ, , సైబర్ సెక్యూరిటీ వంటి అత్యాధునిక రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఇది రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయి ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.



# మైత్రీవనంలో భారీ అగ్ని ప్రమాదం

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 20 :**

హైదరాబాద్‌లోని మైత్రీవనంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. నీలగిరి బ్లాక్‌లో దుర్ఘటన జరిగింది. దట్టమైన పొగలు వ్యాపించడంతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా షాక్‌కి గురైంది. ఏం జరుగుతుందో తెలియక జనం భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అధికారులు అక్కడకు వచ్చి మంటలను ఆర్పుతున్నారు. నీలగిరి బ్లాక్‌లో జరిగిన ప్రమాదంలో కొందరు విద్యార్థులు చిక్కుకున్నారు. నాల్గో అంతస్తులోని ఓ ఇనిస్టిట్యూట్ లో చిక్కుకున్న విద్యార్థులను అధికారులు అతి కష్టమ్మీద బయటకు తీసుకొచ్చారు. బాల్కనీ నుంచి వారిని సురక్షితంగా కిందికి దించారు.

...మిగతాది 2 లో

# యాదాద్రిలో దేవదేవుడి బ్రహ్మోత్సవం

- మత్స్యావతారం.. శేషవాహంపై భక్తులకు దర్శనమిచ్చిన నారసింహుడు
- నేడు ఉదయం వటప్రతసాయి అలంకారం, రాత్రి హంస వాహన సేవ

**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 20:**



తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం మత్స్యావతారంలో స్వామి వారు భక్తులకు దర్శనమివ్వగా సాయంత్రం శేషవాహనం పై భక్తులకు అనుగ్రహించారు. శ్రీ పాంచరాత్రాగమ శాస్త్రానుసారముగా ఆలయ ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు,అర్చక బృందం,పారాయణీకులు స్వామి వారికి మత్స్యావతారంలో అలంకరించి ఆలయ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆస్థాన మండపంలో వేంచింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం ఆలయంలో నిత్యారాధనల అనంతరం స్వామివారిని శేషవాహనంపై ఆలయ తిరువీధుల్లో ఊరేగిస్తూ భక్తులను అనుగ్రహించగా భక్తులు దర్శించుకొని తరించారు. ఈ సందర్భంగా మత్స్యావతారం,శేషవాహన సేవ అవతార విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు.



**మత్స్యావతార అలంకార సేవ..**

శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మత్స్యావతారంలో స్వామి వారు భక్తులను కనువిందు చేశారు. శ్రీమన్నారాయణుని యొక్క విభవ అవతారములలో అత్యంత ప్రసిద్ధి చెందినది మత్స్యావతారమని అర్చకులు వివరించారు. ఈ అవతారము స్వామి యొక్క భక్త రక్షణ తత్పరతను,సృష్టి కార్యానికి ఆటంకం కలిగించే దానవుల సంహారమని తెలిపారు. బ్రహ్మాది దేవతలకు సృష్టిని నిర్వహించుటకు,వేదములను అనుగ్రహించుటతో పాటు ఎన్నో విశేషాలను తెలియజేస్తుందని తెలిపారు.

**శేషవాహన సేవ..**

సర్వలోకాధిపతి అయిన భగవానునికి శయ్యగా, భగవానుడు ఈ లోకంలో నడియాడినప్పుడు పాదుకలుగా,కూర్చున్నప్పుడు ఆసనముగా,వివిధ ప్రక్రియలలో కైంకర్యములను నిర్వహిస్తూ ఆదిశేషుని వాహనసేవ బ్రహ్మోత్సవ ఆదిలోనే వాహన శేవగా నిర్వహించుట ఎంతో విలక్షణమైనదని అర్చకులు భక్తులకు వివరించారు.

**అలరించిన ధార్మిక,సంగీత మహాసభలు..**

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ధార్మిక, సంగీత మహాసభలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. యాదగిరిగుట్టకు చెందిన శ్రీవైష్ణవ సేవా సమాఖ్య వారిచే విష్ణుసహస్రనామ పారాయణం, శ్రీవేంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ వారిచే కోలాటం, నృత్యం నిర్వహించారు. భజన, మంగళవాయిద్యం, వైదిక ప్రార్ధన,హరికథ, కూచిపూడి,వయోలిన్, భరతనాట్య ప్రదర్శనలు భక్తులకు ఎంతో అలరించాయి.

**ఉచిత వైద్యశిబిరం..**

శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కొండపైన ప్రధాన కార్యాలయం ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు,స్థానికులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**బ్రహ్మోత్సవాల్లో నేడు..**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు ఉదయం 9 గంటలకు వటపత్రసాయి అలంకారంలో, రాత్రి హంసవాహన సేవలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**జయభేరి, యాదగిరిగుట్ట :**




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆర్టీసీ కార్మికుల ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీఎంయూ రాష్ట్ర అధ్యక్షులు పుల్లయ్య, రాష్ట్ర కార్యదర్శులు అన్నయ్య, అన్నారు. గురువారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో ముందు ఈనెల 24న ఛలో సెక్రటేరియట్ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు ఆర్టీసీ కార్మికులను పట్టించుకోవడం లేదని అన్నారు. గతంలో రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె చేద్దామని అనుకుంటే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీరు సమ్మె చేయడం వలన బస్సులు అగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, మీ సమస్యలను మూడు నెలల్లో పరిష్కరిస్తామని, సమ్మెను విరమింపచేయాలని అన్నారని అన్నారు. కానీ ఇంతవరకు ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఫ్రీ బస్సు రావడం సంతోషకర మైన విషయమని అన్నారు. మీరు మేనిఫెస్టోలో పెట్టినవి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని,ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనం ఇస్తామని,ఆర్టీసీలో కాంట్రాక్టు పద్ధతి ఉండదని, 2017 పే స్కేల్,2021 పే స్కేల్ ఇస్తామని,ఆర్టీసీ కార్మికులు ఎవరైనా చనిపోతే వాళ్ల పిల్లలకు జాబ్ ఇస్తామని ఇచ్చారు. కానీ వారిని కూడా ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలి కానీ ఇందులో ఏ హామీ కూడా అమలు చేయలేదని అన్నారు. ఈనెల 24 న చేపట్టే జేఏసీ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి ఆర్టీసీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎంయూ నాయకులు సోకం వెంకటేష్, నరేందర్,మారయ్య, మంగమ్మ,బయ్యన్న,ఎస్ ఎస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ గా కంఠం శిరీష కృష్ణారెడ్డి బాధ్యతల స్వీకరణ

- హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్
- మున్సిపల్ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని వెల్లడి

**జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 20:**



మున్సిపాలిటీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గా కంఠం శిరీష కృష్ణారెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి తోటకూర వజ్రేశ్ యాదవ్ తో పాటు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, టీ. పీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ శిరీష కృష్ణారెడ్డితో పాటు వైస్ చైర్మన్ కన్ రెడ్డి మాలతీ మాధవరెడ్డి తో పాటు కౌన్సిలర్లను సన్మానించి అభినందించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ వారికి పదవి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేసేందుకు కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకుంటూ పాలన సాగిస్తూ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, దశల వారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా పాలకవర్గ సభ్యులు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో ఉండాలని సూచించారు. అందరి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అంతకు ముందు స్థానిక దేవాలయంలో నూతన పాలకవర్గ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కైరా గణేష్, ముద్దం సుధాకర్ రెడ్డి, గుర్కల దీప సాయికృష్ణ, సరసం వనజ అశోక్ రెడ్డి, తాళ్ళ స్వప్న రాంప్రసాద్ గౌడ్, మౌనిక బాబు, మౌనిక దినేష్, సామల జశ్వంత్ రెడ్డి, యమున శ్యామ్, యూసుఫ్, రవి, గుర్క కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# గర్భిణికి పురుడు పోసిన 108 సిబ్బంది

- తల్లీ బిడ్డ క్షేమం..

**జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 20:**

పురిటి నొప్పులతో తల్లడిల్లుతున్న ఓ నిండు గర్భిణికి పురుడు పోసి దేవునిలా కాపాడారు 108 సిబ్బంది. ఈ సంఘటన మేడ్చల్ మండలం ఎల్లంపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పాణి నరేష్ కుమార్ తన భార్య సుగ్యని నాయక్ (31) గర్భిణి. అయితే గత రాత్రి సుగ్యని నాయక్ కు పురిటి నొప్పులు రావడంతో నరేష్ కుమార్ 108 సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో 108 సిబ్బంది ఈఎంటి సీతారాం మరియు పైలట్ తిరుపతి ఘటన స్థలానికి చేరుకున్నారు. అయితే ఆమెకు నొప్పులు అధికమవడంతో ఆస్పత్రికి వెళ్లే లోపే ప్రసవం జరగనుందని గ్రహించి వైద్యుల సూచనల మేరకు 108 సిబ్బంది అక్కడే పురుడు పోశారు. ఈ క్రమంలో ఆమె 1.55 నిమిషాలకు పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని, ప్రసవం అనంతరం తదుపరి చికిత్స నిమిత్తం మేడ్చల్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు. కాగా ఆపదసమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి తల్లీబిడ్డలను కాపాడిన ఈఎంటి సీతారాం, మరియు పైలట్ తిరుపతి కి సుగ్యని నాయక్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రామంతాపూర్ ట్యాంక్ బండ్ పై మహనీయుల విగ్రహాలు పెట్టాలి

**జయభేరి, ఉప్పల్ :**

రామంతాపూర్ లోని ట్యాంక్ బండ్ పై మహనీయుల,చరిత్రకారుల, పోరాటయోధుల,సంస్కృతికి ప్రతీకలైన మహానుభావుల విగ్రహాలను చేయాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కోరారు. ఈ మేరకు రామంతాపూర్ లో వివిధ కుల సంఘాలతో, బీజేపీ నాయకులు కార్యకర్తలతో భారీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేసి విగ్రహాలు నెలకొల్పుదామని చేసే ప్రయత్నాన్ని కొంతమంది వ్యక్తులు అడ్డుకోవడం జరిగింది. ఈ రోజు సమాజంలో ,ప్రజల్లో చైతన్యం రావడం జరిగింది. దేశం యొక్క సమైక్యత సమగ్రతల కొరకు కట్టుబడి దేశ భక్తి పెంపొందించడానికి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం కొరకు ఈ ర్యాలీ చేపట్టామని తెలిపారు. ప్రభుత్వమే ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలను చేపట్టే విధంగా చూడాలని అప్పుడు ప్రజల్లో క్రమశిక్షణ, సేవాభావం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఈ విగ్రహాలను నెలకొల్పకపోవడం వల్లనే ఈ ర్యాలీ చేపట్టామని తెలిపారు. ఇప్పటికైనా ట్యాంక్ బండ్ పైన ఈ విగ్రహాలను ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరారు.



# రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలి


- యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 20:**

ప్రాథమిక ఆరోగ్య ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వైద్యులకు సూచించారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని యాదగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆస్పత్రిలో రిజిస్టర్లను పరిశీలించి వైద్యులు,మెడికల్ సిబ్బంది సమయానికి వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈరోజు ఓపీకి ఎంత మంది వచ్చారు..ఏ సమస్యలతో వచ్చారని తెలుసుకొని ఏ రోగులు ఎక్కువ ఇబ్బందులతో వస్తున్నారని తెలుసుకున్నారు. ప్రాథమిక ఆస్పత్రిలో మందులు సరిపోను అందుబాటులో ఉన్నాయా లేదా అని అడిగారు. గత నెలలో ఆస్పత్రిలో ఎన్ని డెలివరీలయ్యాయని, అందులో నార్మల్ డెలివరీలెన్నని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల నార్మల్ డెలివరీ జరిగిన గర్భిణి స్త్రీకి ఫోన్ చేసి పుట్టిన బిడ్డ ఆరోగ్యం ఎలా ఉంది.. ఎంత బరువుతో పుట్టిందని, వైద్యులు,సిబ్బంది ఎలా రిసీవ్ చేసుకున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో మంచి వైద్య సేవలు అందిస్తున్నట్లు, ప్రైవేట్ ఆస్పత్రికి కాకుండా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఆయన వెంట వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బహుపేట గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

- గ్రామ సర్పంచ్ కవిడె మహేందర్



**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 20 :**

రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని యాదగిరిగుట్ట మండలంలోని బాహుపేట గ్రామ సర్పంచ్ కవిడె మహేందర్ తెలిపారు. శుక్రవారం బహుపేట గ్రామంలో కుండే లక్ష్మికి చెందిన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి రూ.లక్ష రూపాయలు సాయ మందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుపేట గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సేవ చేస్తానని,గ్రామాభివృద్ధికి ప్రజల ఐక్యతే పునాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుపేట గ్రామ ఉప సర్పంచ్ లలిత,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పంజాల సురేష్,కుండే శంకర్,మోటే నాగరాజు,కంకల లావణ్య, బుడిగె కిష్టమ్మ,మోటె అరవింద్,పి.ఆదాము, భీమగాని భార్గవి, ఎండీ.రహీమ్,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆరె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కొలువుతీరిన ముడుచింతలపల్లి మున్సిపల్ నూతన పాలకవర్గం

- మున్సిపల్ చైర్మన్ గా జాం రవి, వైస్ చైర్మన్ గా శశిరేఖ బాధ్యతల స్వీకరణ
- అందరి సహకారంతో మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తా - చైర్మన్ జాం రవి



**జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 20:**

అందరి సమిష్టి కృషితో మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని ముడుచింతలపల్లి మున్సిపల్ నూతన చైర్మన్ జాం రవి అన్నారు. శుక్రవారం ముడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ చైర్మన్ జాం రవి మరియు వైస్ చైర్మన్ శశిరేఖ, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం నిర్వహించి పదవి బాధ్యతలు స్వీకరించారు. కాగా నూతన పాలకవర్గాన్ని అధికారులు, సన్మానించి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ జాం రవి మాట్లాడుతూ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని, అధికారులు, ప్రజల సహాయ సహకారాలతో మున్సిపల్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలో ఏ సమస్య వచ్చిన నేరుగా తనను కలవచ్చునని, సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాపిరెడ్డి, పాపిరెడ్డి, ప్రియాంక, శ్రీవాణి, సరిత, నీరజ్ గౌడ్, నవీన్ నాయక్, లత, శ్రీలత, గోవర్ధన్ రెడ్డి, రాజు, మౌనిక, విష్ణు వర్ధన్ రెడ్డి, జంగారెడ్డి, స్వప్న, మహేశ్వరి, జ్యోతి, రమేష్, మల్లేష్, లత, అజయ్ కుమార్, ప్రభాకర్, మాధవి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కొమ్మాల జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 20:**

శుక్రవారం గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మీ నరసింహస్వామి జాతర ఏర్పాట్లపై అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకముందు జాతర పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫిబ్రవరి 23వ తేదీ నుండి జాతర ప్రారంభం కానున్న సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ప్రధానంగా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దాదాపు 1కోటి రూ నిధులు వెచ్చించి దేవాలయం వరకు రహదారి విస్తరణ పనులను చేపట్టామని అన్నారు. కొమ్మాల జాతర విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి


- బొచ్చు కళ్యాణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు



**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 20:**

శుక్రవారం ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతమైన భోజనం అందించాలని అదే విధంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ నాయకులు మహేష్ సందీప్, వినయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం కోసమే టాలెంట్ టెస్ట్



**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 20 :**

మానసిక ఒత్తిడి లేకుండా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను రాయాలని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసమే టాలెంట్ టెస్టులను నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పస్నాపత్రాలను సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం ప్రజాస్వామ్యము సోషలిజం లక్ష్యాలతో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ విద్యార్థులతో సమస్యలే కాకుండా, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక వెలికి తీయడం కోసం నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు బిక్షం, మాధురి సుజాత, మధుకర్ విశ్వేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాల్గవరోజు కొనసాగిన శిక్షణ తరగతులు




**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 20 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు నాల్గవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లెంకల గీతారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలను అభివృద్ధిపరిచి అనేక అంశాల గురించి నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామానికి వచ్చే నిధులతో చేయవలసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, మాస్టర్ ట్రైనర్స్ సాయికుమార్, ఎండి అల్తాఫ్, పవన్ కుమార్, గణేష్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లియోనియా రిసార్ట్ లో ఐసీఎంఏఐ ప్రాంతీయ సదస్సు ప్రారంభం

- 2 రోజుల పాటు జరగనున్న సదస్సు

**జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 20:**



మారుతున్న ప్రపంచ ఆర్థిక ముఖ చిత్రానికి అనుగుణంగా కాస్ట్ అండ్ మేనేజిమెంట్ అకౌంటెంట్స్ (సీఎంఏ) వృత్తిని పునర్నిర్వచించడమే లక్ష్యంగా ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఎంఏఐ) ప్రతిష్ఠాత్మక 'రీజినల్ కాస్ట్ అండ్ మేనేజ్ మెంట్ అకౌంటెంట్స్ కన్వెన్షన్ ఆర్సీఎంఏన్ 2026' సదస్సు నిర్వహించారు. దీనికి శామీర్ పేటలోని లియోనియా రిసార్ట్ వేదిక అయింది. ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాకు చెందిన సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ (ఎస్ఐఆర్సీ) ఆధ్వర్యంలో రెండు రోజులు జరగనున్న ఈ సదస్సును ముఖ్య అతిథిగా ఎన్సీసీ చైర్మన్, ఐసీఎంఏఐ మాజీ అధ్యక్షులు సీఎంఏ డాక్టర్ ఐఎస్ దుర్గాప్రసాద్ హాజరై సదస్సును ప్రారంభించారు. 'సీఎంఏ వృత్తిని పునర్నిర్వచించడం: స్థిరమైన విలువను, వ్యూహాత్మక ప్రభావాన్ని పెంపొందించడం' అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి సుమారు 500 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. వీరిలో పరిశ్రమల అధిపతులు, విద్యావేత్తలు, విధానకర్తలు, సీఎంఏ నిపుణులు ఉన్నారు. పని తీరులో అత్యుత్తమ ప్రమాణాలు, బాధ్యతాయుతమైన వృద్ధి, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే లక్షణాలు పెంపొందించడంలో సీఎంఏ పాత్రను బలోపేతం చేయడంపై ఈ సదస్సు దృష్టి సారించింది. ఈ సందర్భంగా ఎన్సీసీ చైర్మన్, ఐసీఎంఏఐ మాజీ అధ్యక్షులు సీఎంఏ డాక్టర్ ఏఎస్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ సంస్థాగత పని తీరును మెరుగుపరచడంలో, దేశ నిర్మాణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో 'ఇంటిగ్రేటెడ్ కాస్ట్ లీడర్షిప్', అమలు, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం వంటివి అత్యంత కీలకమన్నారు. అనంతరం సీఎంఏ టీసీఏ శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ వ్యూహాత్మక వ్యాపార భాగస్వాములుగా సీఎంఏ పాత్ర మారుతుందన్నారు. ఈఎస్టీ (పర్యావరణం, సామాజిక, పాలన), గవర్నెన్స్, వ్యాల్యూ ఇంజనీరింగ్ వంటి కీలక రంగాలలో నిపుణులు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. తద్వారా స్థిరమైన, బాధ్యతాయుతమైన వృద్ధికి ఈ వృత్తి కట్టుబడి ఉందని చెప్పవచ్చన్నారు. అదేవిధంగా ఎస్సీఆర్సీ చైర్మన్ సీఎంఏ విజయ్ కిరణ్ అగస్త్య మాట్లాడుతూ ఇది కేవలం చర్చా వేదిక మాత్రమే కాదని, ఆచరణాత్మక జ్ఞానాన్ని పంచుకునే వేదికని చెప్పారు. వ్యాల్యూ ఇంజనీరింగ్, డిజిటల్ పెర్ఫార్మెన్స్ మేనేజ్మెంట్, స్థిరమైన వృద్ధి చర్యల ద్వారా సంస్థాగత పరివర్తనకు సీఎంఏలను సిద్ధం చేయడమే తమ లక్ష్యమన్నారు. రెండు రోజుల ఈ కన్వెన్షన్ పరిశ్రమలు, ఆర్థిక రంగం, గవర్నెన్స్, మేనేజ్మెంట్ వంటి అంశాల్లో వస్తున్న నూతన ధోరణులపై సాంకేతిక సెషన్లు, ప్యానెల్ చర్చలు, నిపుణుల ప్రసంగాలు ఉంటాయి. ముఖ్యంగా స్థిరమైన, బాధ్యతాయుతమైన వృద్ధి, సమగ్ర పని తీరు, సీఎంఏ వృత్తిని పునర్నిర్వచించడం వంటి అంశాలపై లోతైన చర్చలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఐసీఎంఏఐ సెంట్రల్. కౌన్సిల్ సభ్యులు సీఎంఏ డాక్టర్ కేసీహెచ్ఏవీ ఎస్ఎన్ మూర్తి, ఎస్ఐఆర్సీ ఐసీఎంఏఐ. చైర్మన్ సీఎంఏ విజయ్ కిరణ్ అగస్త్య, ఎస్ఐఆర్సీ ట్రెజరర్ సీఎంఏ కేవీఎన్ లావణ్య, ఐసీఎంఏఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ సీఎంఏ ఖాజా జలాల్ ఉద్దీన్, ఎస్ఏఎఫె మాజీ అధ్యక్షులు సీఎంఏ ఏఎన్ రామన్ పాల్గొన్నారు.




## ఎంఆర్ఓగా రవికుమార్ బాధ్యతలు స్వీకరణ

**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 20 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నూతన ఎంఆర్ఓగా రవికుమార్ శుక్రవారం బాధ్యతల స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొలువుదీరిన దేవరకద్ర మున్సిపాలిటీ పాలకవర్గం

- పాలక వర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ పాలకవర్గం శుక్రవారం కొలువుదీరింది. ఈ కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గా దమయంతి, వైస్ చైర్మన్ గా యుగేందర్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. అలాగే కౌన్సిలర్లు కూడా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే తో పాటు పాలకవర్గ సభ్యులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త అరవింద్ కుమార్ రెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్రీ గుట్టలో తక్షణమే కూంబింగ్ నిలిపి వేయాలి

**జయభేరి, హైదరాబాద్ ఫిబ్రవరి 20 :**

కర్రీ గుట్టలో క్యాబింగ్ చర్యలు తక్షణమే నిలిపి వేయాలని కేంద్ర ప్రభుత్వ న్నీ సీపీఐ (ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు. మావోయిస్టులు చర్చలకు వచ్చేందుకు మార్గం సుగమం చేయాలని కోరారు ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు మావోయిస్టులు సైతం జనజీవన స్రవంతిలో ప్రభుత్వం పిలుస్తూ మరోవైపు సాయుధ బలగాలతో క్యాబింగ్ నిలిపి వేయకుండా ఎన్కౌంటర్ లకు పాల్పడడం అంటే బీజేపీ ప్రభుత్వం ద్వంద నీతిని పాటిస్తుంది, అడవిలో లక్షల కోట్ల రూపాయల ఖనిజ సంపద కోసం, మహారాష్ట్ర, చెట్టిస్గడ్, జార్కండ్, లో లక్షలాది చెట్లు నరికి వేయటం నిలిపి వేయాలని సూచించారు, ఒక దగ్గర చెట్టును తొలించాలంటే మరో ప్రాంతంలో కొత్త మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని గ్రీన్ ట్రై బ్యూ నల్ తీర్పును అడ్డం పెట్టుకొని ఈ చేర్యాల కు పాల్పడడం పై మండి పడ్డారు, అడివిలో ప్రకృతి సహజంగా పెరిగిన చెట్లను కొట్టేసి, వేరే ప్రాంతంలో ఈ న్నీ చెట్లు పెంచడం సాధ్యమా అని ప్రశ్నించారు, కార్పొరేట్ కంపెనీలకు ఖనిజ సంపద ను అప్పగించడం కోసం బీజేపీ ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటుందని విమర్శించారు. మానవత్వ నీ కే మచ్చ అని పేర్కొన్నారు, విశాల దృక్పథంతో అలో చించి అడవుల నుండి సాయుధ బలగాలను వెన్నకి రప్పించి, కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టు లతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వం న్నీ సీపీఐ (ఎమ్ ఎల్) చందు పుల్లా రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు.

## ఘనంగా వాసవి మాత పల్లకి సేవ

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి వాసవి మాతా పల్లకి సేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం వాసవి మాత పల్లకి సేవ కార్యక్రమాన్ని దేవాలయంలో ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకుడు తరిమల హరిశంకర శర్మ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో ఉదయం 8:30 గంటలకు అమ్మవారికి అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అమ్మవారి శ్రీ చక్రాలకు కుంకుమార్చన కార్యక్రమాన్ని, లలితా సహస్రనామ పారాయణం, అమ్మవారికి మహా మంగళ హారతి నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షు కల్వ కన్నయ్య శెట్టి, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి, జిల్లా విశ్వహిందూ పరిషత్ మాజీ అధ్యక్షులు గుద్దేటి చంద్రయ్య, యువజన సంఘం అధ్యక్షుడు దోమ హరికాంత్ లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతితో హల్దివాగులోకి నీటి విడుదల

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 20 :**



సీఎం రేవంత్ రెడ్డి రైతులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుండడంతో భారత దేశ ధాన్యాగారంగా తెలంగాణ రాష్ట్రం రూపుదిద్దుకుంటుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అవుసులోని పల్లి శివారులోని కెనాల్ వద్ద హల్దీవాగులోకి నీటిని ఇరిగేషన్ ఈఈ జితేందర్ రెడ్డితో కలిసి విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడారు. రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా కాపాడే క్రమంలో ప్రభుత్వ అనుమతి తీసుకొని నీటిని విడుదల చేయగా, దారి పొడవునా భూగర్భ జలమట్టం పెరగడంతో పాటు పంటలకు నీరు సంవృద్ధిగా చేరుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా రైతులు పండించిన సన్నధాన్యానికి రూ 500 బోనస్ ఇవ్వడంతో పాటు భరోసా నిధులు విడుదల చేసి అన్నదాతల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆత్మస్థైర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.

రైతులు బాగుండాలనే లక్ష్యంతో రైతు బిడ్డ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలకు కార్యరూపం కల్పిస్తూ అన్నదాత తలెత్తుకుని తిరిగేలా చేస్తున్నట్లు చెప్పారు. అయితే రైతుల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ సత్యవాస్, ఇతర అధికారులు మురళీధర్ రెడ్డి, ఇందిర, సాహితీ, గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్త, కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కీసర వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**జయభేరి, గజ్వేల్, 20 ఫిబ్రవరి :**



గజ్వేల్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నికైన మున్నూరుకాపు ప్రజా ప్రతినిధులకు ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా గెలుపొందిన చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, కౌన్సిలర్లు నాయిని సత్యలక్ష్మి యాదగిరి, మామిడి శ్రీధర్, మన్నెరూప వెంకట్ గారలను సంఘం నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మున్నూరుకాపు కులస్తులు రాజకీయంగా ఎదగడం హర్షణీయమని, ఎన్నికైన ప్రతినిధులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ కుల బాంధవుల అభివృద్ధికి, పట్టణ ప్రగతికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు మల్లయ్య, గజ్వేల్ అధ్యక్షులు చందా నర్సింలు, బండ్ల స్వామి, సుగుణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ మామిడి కృష్ణ, గంగిశెట్టి కృష్ణ, గంగాల నరేష్, నాయిని శ్రీను, మహేందర్, సంఘం కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

- నూతన చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 20 :



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ నూతనంగా బాధితులు స్వీకరించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతనంగా ప్రమాణస్వీకారం చేసి బాధితులు స్వీకరించిన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. నూతనంగా మున్సిపల్ చైర్మన్ గా అగ్గునూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ గా అందెమోహన్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శంకర్ , మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి నూతన చైర్మన్, వైస్ చైర్మన్లతో పాటు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి స్వతంత్ర కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీలు, నాయకులు వస్తుంటారు.. పోతుంటారు.కానీ గెలిపించిన ప్రజలు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా పనిచేసే తమదైన ముద్రవేయాలని అప్పుడే గెలిచినవారు సమర్థులు అవుతారని సూచించారు. బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలతో అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించే దిశగా బాధ్యతగా ఉండాలని హితవు చెప్పారు.

కౌన్సిలర్లు అందరూ పార్టీలను పక్కనపెట్టి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. గెలిచిన చైర్మన్ నుండి కౌన్సిలర్ దాకా అందరూ ప్రజలకు అణిగిమనిగి పని చేయాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యామసుందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు విశ్వం, కాశీనాథ్ రెడ్డి, శివ శంకర్ గౌడ్, రఘునాయక్, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులను ఆయన అభినందనలు తెలిపారు. బాధితుల స్వీకరణ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి ,శివ శంకర్ గౌడ్ ,రఘునాయక్ ,మహమ్మద్ అలీ ఖాన్ ,బాబర్, పార్టీ సీనియర్ నాయకులకు శాలువాలు పూల బొకేలతో ఘనంగా సన్మానించారు.

# రఘునందన్ ను విమర్శిస్తే నాలుక చీరేస్తాం

**బీజేపీ రాష్ట నాయకుడు నందన్ గౌడ్**

జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 20 :



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కోట మైసమ్మ దేవాలయం వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్, గజ్వేల్ నియోజకవర్గ నాయకులు ఎలకంటి సురేష్,బండారు మహేష్, ములుగు మండల బీజేపీ అధ్యక్షులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రఘునందన్ రావు పై ప్రతాప్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ప్రతాప్ రెడ్డి రాజకీయ చరిత్ర బాగా తెలుసని,2009 నుంచి ఆయన చేసిన రాజకీయాలపై సమీక్ష అవసరమని అన్నారు. రాజకీయ బ్రోకర్గా వ్యవహరిస్తూ వేల కోట్ల రూపాయలు సంపాదించిన వ్యక్తి రఘునందన్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. ఎంపీ రఘునందన్ రావుపై మాట్లాడే నైతిక హక్కు ప్రతాప్ రెడ్డికి లేదని స్పష్టం చేశారు. తూప్రాన్ మున్సిపాలిటీలో డబ్బులు తీసుకున్నట్టు ఆరోపణలు చేసిన నేపథ్యంలో, కోట మైసమ్మ గుడి వద్దకు రావాలని ప్రతాప్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు.

వేల కోట్ల రూపాయలు సంపాదించినా డబ్బుపై ఆశ తీరలేదని ప్రతాప్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ప్రజల్లో అనునిత్యం ఉండే నాయకుడు రఘునందన్ రావు అని,ఓర్వలేక విమర్శలు చేయడం తగదని అన్నారు.క్యాంపు రాజకీయాలు చేసే ప్రతాప్ రెడ్డి నర్సారెడ్డి లు ఒక్కటే,తాము విసిరిన సవాల్కు సిద్ధమని ప్రతాప్ రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. పదవుల కోసం నాయకులను అమ్ముకున్న విషయాలకు ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. బీజేపీ నాయకుల పైన బీజేపీ పార్టీ పైన విమర్శలు చేస్తే ప్రజల మధ్యలోనే బుద్ధి చెప్పే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిజాంపేట్ హిందూ వైకుంఠదామానికి మోక్షం కలిగ్గించండి

- 3.20 ఎకరాలు కేటాయించాలి.. ఆకుల సతీష్ టీం

జయభేరి, కుత్బుల్లాపూర్:

నిజాంపేట్ సర్కిల్ పరిధిలో హిందూ వైకుంఠధామంనికి గతంలో అధికారులు ఇచ్చిన జీవో ప్రకారం 3.20 ఎకరాలు సర్వే నెంబర్ 186 మరియు 346 నుండి సర్వే చేసి కేటాయించడమే కాకుండా, ఫెన్సింగ్ వేసి రక్షించడమే కాకుండా మౌలిక వసతులు కల్పన కోసం నిధులు మంజూరు చేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని మరియు దుండిగల్ గ్రామంలో సర్వే నెంబర్322/2,223/2,324/2,359/2,360/2,361/2,362/2 48 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమి కన్స్ట్రక్షన్ కలుపుకొని ఫెన్సింగ్ వేయడమే కాకుండా నేలను చేత్తను చదను చేసి నిర్మాణ పనులు చేయడంపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని మేడ్చల్ జిల్లా ఎడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేయడం జరిగింది.

# ప్రజా ప్రభుత్వంతోనే నిరుపేదల కల సాకారం

- ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- నందిగామ, కొత్తూరు మండలంలో పర్యటన
- కొత్తూరు మండలంలో 9.92 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 20 :



ప్రజా ప్రభుత్వంతోనే నిరుపేదల కల సాకారం అవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.నందిగామ, కొత్తూరు మండలంలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం దశలవారీగా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామని అన్నారు. ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఇండ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. కొత్తూరు మండల పర్యటనలో భాగంగా 9.00 లక్షల హెచ్ ఏం డిఏ నిధులతో పెద్దగుట్ట తాండ లో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అలాగే 3 కోట్ల గిరిజన సంక్షేమ శాఖ నిధులతో గూడూరు నుండి పెద్దగుట్ట తాండకు బీటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. గూడూరు గ్రామంలో 10 లక్షలతో (హెచ్ఎండిఏ నిధులతో) సిసి రోడ్డు , 8 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గూడూరు గ్రామంలో 10 లక్షల హెచ్ఏండిఏ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.5.75 కోట్లతో తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ నుండి గూడూరు వరకు బీటి రోడ్డు , 75.00 లక్షలతో రెడ్డిపాలెం గేట్ నుండి రాగ్యతాండ వరకు బిటి రోడ్డు, అలాగే రెడ్డిపాలెం గ్రామంలో 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కొత్తూరు పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సర్పంచ్ ల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ, నందిగామ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నర్సింహులు యాదవ్, చేగూర్ సర్పంచి మంకాల శ్రీశైలం, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ, మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి,దేపల్లి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తాం

జయభేరి, కమాన్ పూర్ :

జూలపల్లి ములకలపల్లి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని గ్రామ సర్పంచ్ పోల్దాసరి వనిత సాయికుమార్, ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్ లు పేర్కొన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ములకలపల్లి గ్రామ రహదారికి ఇరుపక్కల పిచ్చి మొక్కలు మరియు పొదలు పెరగడంతో గ్రామస్తుల సూచన మేరకు ముళ్ళ పొదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో శుక్రవారం గ్రామంలోకి వెళ్లే రహదారి పూర్తిగా వదలను తొలగించి ప్రజలకు సౌకర్యంగా మార్చారు. దీంతో ములకలపల్లి వాసులు గ్రామ సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయి కుమార్ కు ఉప సర్పంచ్ గడ్డం రాజమహేంద్ర కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇన్చార్జి కార్యదర్శి ఆమీనా భాను, వార్డు సభ్యులు పులి లక్ష్మణ్, తాళ్లపల్లి శ్రీనివాస్ బొల్లంపల్లి కుమార్ పులి కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# చెట్నీస్ హోటల్ లో పేలుడు

- ముగ్గురికి తీవ్ర గాయాలు

జయభేరి, హైదరాబాద్ :




ఎల్బినగర్ లోని చెట్నీస్ హోటల్ లో ఇడ్లి స్టిమర్ ఒక్కసారిగా పేలడం తో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.

పేలుడు శబ్దానికి హోటల్ కి వచ్చిన కస్టమర్స్ పరుగులు పెట్టారు. పేలుడు దాటికి హోటల్ లో పని చేస్తున్న వారిలో ఒకరికి తలకి బలమైన గాయం అవ్వగా మరో ఇద్దరికి కాళ్ళకి తీవ్ర గాయాలు అయ్యాయి.

గాయలైన వారిని స్థానిక హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్నారు. చెట్నీస్ యాజమాన్యం మాత్రం విషయం బయటికి రాకుండా గోప్యంగా ఉంచుతున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎల్బినగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు .

# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో

జయభేరి, ఆళ్లగడ్డ :

నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి ఆళ్లగడ్డ మండలంలోని ఆర్ కృష్ణాపురం బాచేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు 10వ తేదీ విద్యార్థుల స్టడీ అవర్ పరిశీలించారు విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండకూడదని సూచించారు. పాఠశాల ముస్తాబు కిట్స్ ఉపయోగించుకొని పరిశుభ్రంగా ఉండాలన్నారు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణమి సాధించాలని ఆయన సూచించారు. డీఈఓ తో పాటు అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ రఘురాం రెడ్డి పాల్గొన్నారు



# అభివృద్ధిలో ఆదర్శ వార్డుగా మారుస్తా

- కౌన్సిలర్ కేతావత్ రుప్లా నాయక్

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ లోని 16వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని నూతనంగా ఎన్నుకోబడిన 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రుప్లా నాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో పారిశుధ్యం పనులను, మంచి నీటి బోరు పనులను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో ఆదర్శ 16వ వార్డును మారుస్తా అని ఆయన తెలిపారు. పారిశుధ్య నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.

# విలేజ్ డెవలప్ మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా బోగ్ బండారో



జయభేరి, దేవరకొండ :

శ్రీ శ్రీ సేవలాల్ మహారాజ్ జన్మ దినం సదర్భంగా CFC సెంటర్ లో బంజారా మ్యాక్ సొసైటీ మరియు విలేజ్ డెవలప్ మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా బోగ్ బండారో కార్యక్రమం. ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఇటీవల డాక్టరేట్ అందుకున్న జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ బాషా చౌహాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర చారి, హనుమాన్ సింగ్, శిక్షణ పొందుచున్న మహిళా లు తదితరులు పాల్గొన్నారు.


# రెండేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం



జయభేరి, చర్ల, ఫిబ్రవరి 20 :

రెండేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు బేతంచెర్ల నర్సవేణి శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు మానే రామకృష్ణ,రావులపల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయేది కేసిఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు.ఉప్పరిగూడెం సర్పంచ్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు,పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# శుభకార్యాలలో పాల్గొన్న ప్రదీప్ కుమార్ గౌడ్



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన ఆయా శుభకార్యాలలో స్థానిక ప్రముఖ నాయకుడు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో నాయకులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన భత్తుల లక్ష్మన్న కుమారుడికి సంబంధించి రూ.1లక్ష ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శుక్రవారం సర్పంచ్, గ్రామస్తులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. అలాగే కొత్తపల్లిలో గొల్ల శంకరమ్మ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటి యజమానులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి.. కవిత

జయభేరి, ఖైరతాబాద్ :

ట్యాంక్ బండ్ పై ఐమాక్స్ ఎదురుగా ఉన్న లేక్ వ్యూ పార్క్ లో మహాత్మా జ్యోతి రావు పూలే గారి విగ్రహ ఏర్పాటు పనులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీలించారు. కవిత మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి. బీసీ బిల్లుల ఆమోదం కోసం ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి ఒత్తిడి పెంచాలి. విద్యార్థుల పరీక్షలను కూడా పట్టించుకోకుండా వరుస ఎన్నికలు పెడుతున్నరు. బడ్జెట్ లో బీసీలకు రూ.20 వేల కోట్లు పెట్టి ఖర్చు చేయాలని అన్నారు. ప్రతిపక్షాలుగా బీజేపీ, బీఆర్ఎస్ విఫలం.. అందుకే ప్రజలకు ఇష్టం లేకున్నా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేశారు. పూలే విగ్రహం ట్యాంక్ బండ్ పై మాత్రమే కాదు.. అసెంబ్లీలోనూ పెట్టాలి. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలి.. ఖర్చు జాగృతి నుంచి భరిస్తామని అన్నారు. ట్యాంక్ బండ్ మీద విగ్రహం ఏర్పాటు చేయటం పాక్షిక విజయమే. పూలే విగ్రహం అసెంబ్లీలో కూడా ఉండాలన్నది మా డిమాండ్. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనిచేయకపోతే జాగృతి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తప్పకుండా పూలే గారి విగ్రహాన్ని అసెంబ్లీలో ఏర్పాటు చేస్తాం. ట్యాంక్ బండ్ పై విగ్రహ ఏర్పాటు కోసం పనులు చేస్తున్నా ఒక్క పూలే గారి విగ్రహం మాత్రమే పెడుతారా.. సావిత్రి భాయి తో కలిపి విగ్రహం ఏర్పాటు చేస్తారా అనే దానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదని అన్నారు.

## భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్లు




జయభేరి, ముంబై, ఫిబ్రవరి 20 :

దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంకులు, మెటల్ రంగ షేర్లలో బలమైన కొనుగోళ్లు జరగడంతో సూచీలు రాణించాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 316 పాయింట్లు లాభపడి 82,814 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 116 పాయింట్లు పెరిగి 25,571 వద్ద ముగిసింది.రంగాల వారీగా చూస్తే, ఐటీ, మీడియా మినహా మిగిలినవన్నీ లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ ఐటీ సూచీ 0.98 శాతం నష్టపోగా, పీఎస్‌యూ బ్యాంకింగ్ సూచీ 1.68 శాతం, మెటల్ సూచీ 1.25 శాతం చొప్పున లాభపడ్డాయి. పవర్, క్యాపిటల్ గూడ్స్, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో కూడా కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. అయితే, మార్కెట్ బ్రెడ్త్ మాత్రం ప్రతికూలంగా ఉంది. 2,043 షేర్లు లాభపడగా, 2,511 షేర్లు నష్టాల్లో ముగిశాయి.రోజు ప్రారంభంలో ఒడుదొడుకులకు లోనైనప్పటికీ, తక్కువ స్థాయిల వద్ద నాణ్యమైన షేర్లను కొనుగోలు చేసేందుకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపడంతో మార్కెట్లు పుంజుకున్నాయని విశ్లేషకులు తెలిపారు. అమెరికాఇరాన్ మధ్య భౌగోళిక ఉద్రిక్తతలు, మిశ్రమ అంతర్జాతీయ సంకేతాల కారణంగా సమీప భవిష్యత్తులో మార్కెట్ కొంత రేంజ్‌బౌండ్‌లోనే ఉండవచ్చని వారు అంచనా వేస్తున్నారు. ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 0.02 శాతం బలపడి 90.99 వద్ద ముగిసింది. బ్యాంక్ నిఫ్టీ కీలకమైన 61,200 స్థాయి పైన ముగియడం సానుకూల సంకేతమని, 61,000 స్థాయి కీలక మద్దతుగా, 61,350 61,400 స్థాయి తక్షణ నిరోధకంగా పనిచేయవచ్చని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడ్డారు.ప్రారంభ లాభాలు ఉన్నప్పటికీ, బ్యాంకింగ్, ఆటో, మెటల్, FMCG స్టాక్‌లలో భారీ అమ్మకాలు కనిపించాయి, దీని వలన పెట్టుబడిదారులకు దాదాపు రూ. 4.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. సెన్సెక్స్, నిఫ్టీ దారుణంగా పడిపోయాయి. మధ్యాహ్నం సెషన్‌లో BSE సెన్సెక్స్ 1400 పాయింట్లు తగ్గి 82,825కి చేరుకుంది, ఇది దాదాపు 1 శాతం క్షీణతను చూపుతుంది.నిఫ్టీ 50 కూడా దాదాపు 400 పాయింట్లు (సుమారు 1%) తగ్గి 25,400 వద్దకు చేరుకుంది. BSEలో మొత్తం మార్కెట్ క్యాప్ దాదాపు ₹466 లక్షల కోట్లకు పడిపోయింది.హెవీవెయిట్ స్టాక్స్ భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, లార్సెన్ & టూబ్రో, హిందూస్తాన్ యూనిలీవర్, ఐటిసి లిమిటెడ్ కూడా చాలా బలహీనంగా ఉన్నాయి. ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ షేర్లు స్వల్ప లాభాలను ఆర్జించడంతో ఐటి రంగం కొంత మద్దతు నిచ్చినప్పటికీ, మార్కెట్‌ను స్థిరీకరించడానికి అది సరిపోలేదు.భారత మార్కెట్లపై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిస్థితుల ప్రభావం ప్రత్యక్షంగా ఉంటుంది. ప్రస్తుతం, పెట్టుబడిదారులు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక వృద్ధి, వడ్డీ రేట్ల విషయంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. అనిశ్చితి సమయాల్లో, పెట్టుబడిదారులు నిధులను రిస్క్ నుంచి (ఈక్విటీలు వంటివి) బంగారం, ప్రభుత్వ బాండ్ల వంటి సురక్షితమైన పెట్టుబడి వైపు మళ్లిస్తారు. అందుకే మారెకెట్‌లో విధ్వంస కనిపించింది. ఇది భారతదేశంతో సహా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లపై ఒత్తిడిని పెంచుతుంది. మొత్తంమీద, ప్రపంచ అస్థిరత, హెవీవెయిట్ స్టాక్‌లలో అమ్మకాలు మార్కెట్ ర్యాలీకి బ్రేక్ వేశాయి. ఆసియా మార్కెట్లు దృఢంగా ఉన్నాయి. దక్షిణ కొరియా దాదాపు మూడు శాతం లాభంతో ముగిసింది, జపాన్ నిక్కీ 225 దాదాపు ఒక శాతం పెరిగింది. లూనార్ న్యూ ఇయర్ సెలవులకు హాంకాంగ్, చైనా మార్కెట్లు మూతపడ్డాయి. బుధవారం అమెరికా స్టాక్ మార్కెట్లు కూడా లాభాలతో ముగిశాయి, ఇది ప్రపంచ పెట్టుబడి సెంటిమెంట్‌కు మద్దతు ఇచ్చింది. ఇంతలో, అంతర్జాతీయ బెంచ్‌మార్క్ బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 0.37 శాతం పెరిగి $70.61కి చేరుకుంది. దేశీయ మార్కెట్లో సంస్థాగత పెట్టుబడిదారుల కార్యకలాపాలపై ప్రభావం చూపాయి. స్టాక్ మార్కెట్ డేటా ప్రకారం, బుధవారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (FIIలు) బుల్లిష్‌గా ఉన్నారు. ₹1,154.34 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (కూడా ₹440.34 కోట్ల విలువైన కొనుగోళ్లు చేశారు. ప్రపంచ సంకేతాలు, సంస్థాగత కొనుగోళ్లు మార్కెట్ సెంటిమెంట్‌కు దోహదపడ్డాయి.

# నెరవేరిన పేదవారి సొంతింటి కల

- రాసుమళ్ళ గూడాలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం
- రిబ్బన్ కట్ చేసిన ఎంపీడీవో బన్సీలాల్
- గృహప్రవేశంలో పాల్గొన్న ఎంపీఓ జయంత్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి అనూష, గ్రామ సర్పంచ్ నత్తి శివరాములు, డిప్యూటీ సర్పంచ్ మెరుగు మహేందర్
- హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు మునగపాటి మమత మల్లేష్
- ప్రజా పాలనలో ప్రజల కలలు నెరవేరుతున్నాయన్న గ్రామ సర్పంచ్ నత్తి శివరాములు



జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 20 :

ఇల్లు కట్టుకోవాలని ప్రతి ఒక్కరు కాయకష్టం చేసి ఎంతో కష్టపడి చిన్నపాటి గృహాన్ని అయినా ఏర్పాటు చేసుకోవాలని ఎంతో శ్రమిస్తున్న కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక గొప్ప వరంగా ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభించడంతో పేదవారి సొంతింటి కలలు నెరవేరుతున్నాయని రాసుమళ్ళ గూడా గ్రామ సర్పంచ్ నత్తి శివ రాములు అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గము ఫరూక్ నగర్ మండలం రాసుమల్లగూడ గ్రామానికి చెందిన లబ్ధిదారులు మునగపాటి మమతా మల్లేష్ ల నూతన గృహప్రవేశంను ఎంపీడీవో బన్సీలాల్ , ఎంపీఓ జయంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనూష, సర్పంచ్, నత్త శివరాములు, ఉప సర్పంచ్, మెరుగు మహేందర్ తో కలిసి రిబ్బన్ కట్ కట్ చేసి నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు మునగపాటి మమత మల్లేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, గ్రామ సర్పంచ్ శివ రాములకు, అధికారులకు తమ సొంత ఇంటికల నెరవేరినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎంపీడీవో, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఉపసర్పంచ్ తదితరులకు ఇంటి లబ్ధిదారులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నత్తి శివరాములు మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ ఫలాలు అందుతాయని ఏ ఒక్కరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విడతలవారీగా మరిన్ని ఇల్లు కూడా మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఇందిరమ్మ ఇల్లు తమ గ్రామానికి భవిష్యత్తులో భారీ సంఖ్యలో అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ధనుగుల నరేందర్, మునగపాటి నరసింహులు, మంగమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కారంగుల రఘుపతి రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు ధ్యాన తరగతులు

- కర్నూల్ రాఘవేంద్ర మాస్టారు, పారిజాత ఆధ్వర్యంలో తరగతులు

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని ఆయా పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం ధ్యాన తరగతులు నిర్వహించారు. కర్నూలుకు చెందిన రాఘవేంద్ర మాస్టర్ విద్యార్థులకు ఈ ధ్యాన తరగతులను నిర్వహించారు. దేవరకద్రలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ధ్యాన తరగతులు నిర్వహించారు. అలాగే బసవయ్య పల్లి గ్రామంలోని రెండు పాఠశాలలో కూడా విద్యార్థులకు పారిజాత ఆధ్వరంలో ఈ ధ్యాన తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ధ్యాన తరగతులను విన్నారు.

## నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శేఖర్



జయభేరి, దేవరకద్ర :

జడ్చర్ల మండలం మల్లేబోయినపల్లిలో చీకురి లక్ష్మి, రాముల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి శుక్రవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటి యజమానులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడ జరిగిన పలు వాస్తు పూజా కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత కడియమా...అల్లుడా..బిడ్డనా

జయభేరి, హైదరాబాద్ :

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని కడియం శ్రీహరి ఎవడ్రా జాతిపిత అంటున్నాడు. మరి ఎవడ్రా జాతిపిత నువ్వా? నీ అల్లుడా? రేవంత్ రెడ్డినా? నీ బిడ్డనా అని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మండిపడ్డారు. భారత దేశ ప్రజల కోసం మహాత్మా గాంధీ కొట్లాడితే.. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ కొట్లాడిండు. అందుకే ఆయనకి తెలంగాణ ప్రజలు జాతిపిత అనే పేరు ఇచ్చారని అన్నారు.

## ఒక వైపు హారతులతో శివయ్యకు పూజలు..!!

- మరో పక్క డ్రైనేజీ కంపు దుర్వాసన
- ఎన్నిసార్లు పత్రికా ప్రకటన ద్వారా నాయకులకు అధికారులకు తెలియజేసిన పట్టించుకోని వైనం..



జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 20:

రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామ చివారులోని శివాలయనికి భక్తులు ప్రతి వారం పూజలు చేస్తుంటారు. కానీ పూజలు చేసే భక్తులకు ఆలయం ప్రక్కన ఉన్న డ్రైనేజీ వ్యవస్థ కంపు కంపుగా మారిపోయింది. దీంతో భక్తులకు శ్వాస తీసుకోవడానికి దుర్వాసనతో కూడిన విషపూరితమైన వాయువు వెదజల్లుతుందని పలువూరు అభిప్రాయపడుతున్నారు. షాద్ నగర్ పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతున్నా పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న నాగులపల్లికి మాత్రం అన్ని అడ్డంకులే. భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండాల్సిన గుడికి మాత్రం దుర్వాసన రావడం పట్ల ప్రజలు, రహదారి పై వెళ్ళే ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పెద్దలు ,నూతన పాలకమండలి నాయకులు, దృష్టి సారించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడానికి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ

- టోర్నమెంటుకు కేకే కృష్ణ 25000 విరాళం



జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 20:

గ్రామీణ స్థాయిలో కబడ్డీ ఆటకు ఎంతో ప్రాధాన్యత ఉందని ఈ క్రీడలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న నిర్వాహకులకు తన ప్రత్యేక అభినందనలు అని కాంగ్రెస్ యువనేత ప్రముఖ సామాజికవేత్త కేకే కృష్ణ వివరించారు. ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో కబడి టోర్నమెంట్ 12వ రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ రూరల్ కబడ్డీ టోర్నమెంటుకు హాజరైన కేకే కృష్ణ రెండో బహుమతిగా 25,000 విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, హాజరైనారు. ఈ సందర్భంగా కేకే కృష్ణ మాట్లాడుతూ.. గ్రామీణ మండల స్థాయిలో ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యువత పాటలతో దేహదారులు వస్తుందని మానసిక స్థితి సరిగా ఉంటుందని ఇలాంటి కార్యక్రమాలు ఈ ప్రాంతానికి ఎంతో వన్నె తీసుకువస్తాయని అన్నారు. క్రికెట్ తర్వాత కబడ్డీ క్రీడలకు ఎంత ప్రధానిగా ఉందని ప్రస్తుతం కబడ్డీ ఐపీఎల్ మ్యాచ్లు కూడా దేశవ్యాప్తంగా ఎంతో ఉన్నతీ సాధించాయని అన్నారు.

ఈ సందర్భంగా కేకే కృష్ణ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులను నిర్వాహకులు ఘనంగా సత్కరించి శాలువా మెమొంటో అందజేశారు..


## ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

- పెండింగ్ లో ఉన్నటువంటి 8500 కోట్లు స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్




జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ముందు ఎంపీ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాధర్న నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే 8500 కోట్లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో విద్యార్థులకు కావలసినటువంటి పెండింగ్ స్కాలర్షిప్లు కాస్మోటిక్ చార్జీలు, పాకెట్ మనీ తక్షణమే విడుదల చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చల్లేటి భాస్కరాచారి, రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేశ్వర్లు నేత గణేష్,వెంకట యాదవ్, వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# 'వారణాసి'లో రామావతారం ఇదేనా?

మహేష్‌బాబు 'వారణాసి' సినిమా విడుదలకు ఇంకా ఏడాదికి పైగా సమయం ఉంది. అయినా ఇప్పటికే అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ముఖ్యంగా సోషల్‌మీడియాలో అభిమానులు రోజుకో సరికొత్త అప్‌డేట్‌తో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఓ కీలకమైన ఎపిసోడ్‌లో మహేష్‌బాబు రాముడి పాత్రలో కనిపించబోతున్న విషయం తెలిసిందే. నవంబర్‌లో జరిగిన గ్లోబ్‌ట్రాటర్ ఈవెంట్‌లో దర్శకుడు రాజమౌళి ఈ విషయాన్ని వెల్లడించారు. తాజాగా గుంటూరు పట్టణంలోని ఓ థియేటర్‌లో రాముడి అవతారంలో మహేష్‌బాబు డిజిటల్ డిస్‌ప్లే పోస్టర్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఓ చేతిలో విల్లు, మరో చేతిలో జపమాల ధరించి తేజోమూర్తిగా కనిపిస్తున్నారు మహేష్‌బాబు. అయితే మేకర్స్ ఈ లుక్‌ని అధికారికంగా ప్రకటించనప్పటికీ..ఆయన ఇదే ఆహార్యంలో కనిపించబోతున్నారని అభిమానులు భావిస్తున్నారు. 'వారణాసి' సినిమాలో రాముడి ఎపిసోడ్‌ను దాదాపు 60 రోజుల పాటు చిత్రీకరించామని గ్లోబ్‌ట్రాటర్ ఈవెంట్‌లో రాజమౌళి వెల్లడించారు. రాముడి పాత్ర కోసం మహేష్‌బాబు కలారి అనే ప్రాచీన యుద్ధ విద్యలో కూడా శిక్షణ తీసుకున్నారు. మొత్తానికి రాముడి గెటప్‌లో మహేష్‌బాబు డిజిటల్ రూపం ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ప్రియాంకచోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న 'వారణాసి' చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకురానుంది.

# రణ్‌వీర్‌సింగ్‌కు బెదిరింపులు



బాలీవుడ్ నటుడు రణ్‌వీర్‌సింగ్‌కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయి. అమెరికాలో రిజిస్టర్ అయిన ఫోన్ నెంబర్ నుంచి వాట్సాప్ వాయిస్ నోట్ ద్వారా పదికోట్లు డిమాండ్ చేశారని ముంబయ్ పోలీసులు ధృవీకరించారు. ముంబై క్రైం బ్రాంచ్ ఈ సంఘటనపై దర్యాప్తును మొదలుపెట్టింది. బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన హ్యారీ బాక్సర్ నుంచి వాయిస్ మెసేజ్ వచ్చినట్లు గుర్తించారు. బెదిరింపు కాల్స్ నేపథ్యంలో రణ్‌వీర్‌సింగ్‌కు భద్రతను మరింతగా పెంచారు. ప్రస్తుతం గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ జైలులో ఉన్నారు. ఆయన అనుచరులు బాలీవుడ్ తారలే లక్ష్యంగా వరుస బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో బాలీవుడ్ స్టార్ల భద్రతపై ముంబయి పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిసింది.

# అర్ధరాత్రి 12 గంటలకు ఆ హీరో ఫోన్ చేసి..




బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు టీవీ షోస్, సినిమా ఈవెంట్స్ తో బిజీ బిజీగా గడుపుతోంది. ప్రస్తుతం తెలుగులో బిజీయెస్ట్ యాంకర్ గా ఉన్న స్రవంతి సిల్వర్ స్క్రీన్ పై కూడా కనిపించింది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన హే బలవంత్ సినిమా శుక్రవారం (ఫిబ్రవరి 20) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీలో సుహాస్, శివానీ నాగారం హీరోయిన్లు గా నటించారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా పలు ఛానెల్స్ కు ఇంటర్వ్యూలు ఇచ్చిందీ స్టార్ యాంకర్. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఇదే క్రమంలో ఓ అర్ధరాత్రి 12 గంటలకు ఓ హీరో కాల్ చేసి మాట్లాడాడంటూ ఓ ఇంట్రెస్టింగ్ విషయాన్ని గుర్తుకు తెచ్చుకుంది. 'నేను ఇటీవల ఒక సినిమా ఈవెంట్ చేశాను. కొన్ని కారణాల వల్ల ఆ ఈవెంట్ బాగా లేట్ అయింది. ఈవెంట్ అయ్యాక రాత్రి 12 గంటల సమయంలో ఆ సినిమా హీరో నాకు ఇన్‌స్టాగ్రామ్ లో మెసేజ్ పెట్టాడు. ఫ్రీ గా ఉన్నప్పుడు కాల్ చేయండి అని అందులో పేర్కొన్నాడు. దీంతో నాకు భయమేసింది. ఆ హీరో గురించి నేను ఏం తప్పు మాట్లాడలేదు కదా అని కంగారు పడ్డాను. ఈవెంట్ బాగానే చేశాను కదా అని మనసులో గట్టిగ అనుకున్నా. సరే అని నా నంబర్ మెసేజ్ పెట్టి రేపు కాల్ చేస్తాను అని చెప్పాను. కానీ నెంబర్ పెట్టిన వెంటనే ఆయన కాల్ చేసారు'

# నివేధా పేతురాజ్ ఎనర్జీ రహస్యాలివే!



నివేధా తన రోజును సూర్యరశ్మితో ప్రారంభిస్తుంది. ఉదయాన్నే ఎండలో కాసేపు గడపడం వల్ల శరీరానికి విటమిన్ డి అందుతుందని, ఇది మూడ్ బూస్ట్ చేయడమే కాకుండా చర్మం మెరిసేలా చేస్తుందని ఆమె చెబుతోంది. కేవలం సూర్యరశ్మి మాత్రమే కాకుండా విటమిన్ సి సీరమ్, సన్‌స్క్రీన్ కాంబోను ఆమె కచ్చితంగా ఫాలో అవుతుంది. ఆమె రోజువారీ పానీయాల్లో గ్రీన్ టీకి మొదటి ప్రాధాన్యత ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే గ్రీన్ టీ మెటబాలిజాన్ని పెంచడంతో పాటు చర్మ సౌందర్యాన్ని కాపాడుతుంది. ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచడంలో ఇది తనకు ఎంతో సహాయపడుతుందని నివేధా పేర్కొంది. సాధారణంగా హీరోయిన్లు జిమ్‌లో వర్కవుట్లు చేస్తారు. కానీ నివేధాకు గోల్ఫ్ అంటే ప్రాణం. సాయంత్రం వేళల్లో గోల్ఫ్ ఆడటం వల్ల బాడీ మూవ్‌మెంట్ తో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆమె నమ్ముతుంది. ఆమె సోషల్ మీడియా బయోలో కూడా గోల్ఫ్ పట్ల తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తుంది. ఇది కీళ్లకు ఎంతో రక్షణనిచ్చే వ్యాయామం అని ఆమె సూచిస్తోంది. ఎంత బిజీగా ఉన్నా, ఎన్ని షూటింగ్‌లు ఉన్నా మెడిటేషన్ కోసం ఆమె కచ్చితంగా సమయం కేటాయిస్తుంది. మెడిటేషన్ చేయడం వల్ల మైండ్ క్లియర్ అయి, ఎనర్జీ రీఛార్జ్ అవుతుందని ఆమె అభిప్రాయం. సెల్ఫ్‌కేర్ లో ఇది అత్యంత ముఖ్యమైన భాగమని ఆమె చెబుతోంది. "A lot of work" అంటూ తన పని పట్ల ఉన్న మక్కువను నివేధా చాటిచెప్పింది. నటనతో పాటు తన కొత్త బ్రాండ్ 'బ్యాక్ హోమ్ కంపెనీ' పనులను ఆమె ఎంతో ఇష్టంగా చేస్తుంది. పనిని భారంలా కాకుండా ఒక బాధ్యతగా, ఇష్టంగా చేయడం వల్ల అలసట రాదని ఆమె నిరూపిస్తోంది.

# 'నా అన్వేషణ' ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ మళ్లీ యాక్టివ్ .. కరాటే కళ్యాణి ఫిర్యాదు చేయలేదా?




సోషల్ మీడియాలో గత రెండు రోజులుగా యూట్యూబర్ అన్వేష్ ('నా అన్వేషణ') ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ అదృశ్యం కావడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఉన్నట్టుండి అకౌంట్ కనిపించకపోవడంతో, ఇటీవల జరిగిన వివాదాల నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్ అతనిపై బ్యాన్ విధించిందనే ప్రచారం జోరందుకుంది. ఈ నేపథ్యంలో నటి కరాటే కళ్యాణి తన ఫిర్యాదుతోనే అన్వేష్ అకౌంట్ తొలగించబడిందని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ సంచలనం సృష్టించింది. "పోలీసులకు ఇచ్చిన కంప్లైంట్‌పై చర్యలు తీసుకున్నారు. ఇక 'నా అన్వేషణ' యూట్యూబ్ ఛానల్ నా తదుపరి టార్గెట్" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించింది. అయితే ఈ వివాదాల నడుమే అన్వేష్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ మళ్లీ యాక్టివ్ కావడం ట్విస్ట్‌గా మారింది. తన ఖాతా తిరిగి ప్రారంభమైందని తెలియజేస్తూ అన్వేష్ ఓ పోస్టు పెట్టాడు.

ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ అమెరికా కంపెనీలు కావడం వల్లనే నేను నిజాయితీగా బతకగలుగుతున్నాను. ఇవి భారత్‌లో ఉంటే రాజకీయాలకు బలైపోయేవాడిని.

నేను సీతాదేవిని తిట్టినట్లు నిరూపిస్తే రూ.10 లక్షలు ఇస్తాను. నేను హిందువుగా పుట్టాను.. హిందువుగా చస్తాను. అన్ని మతాలకు గౌరవం ఇస్తాను అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఇటీవల మదనపల్లెలో జరిగిన ఏడేళ్ల బాలిక దుర్ఘటనపై వీడియో అప్‌లోడ్ చేసిన తరువాతే తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ తాత్కాలికంగా డీయాక్టివేట్ అయిందని అన్వేష్ వెల్లడించాడు. వీడియో అప్‌లోడ్ చేసిన వెంటనే ఇన్‌స్టాగ్రామ్ ఐడీ ప్రూఫ్ కోరిందని, పాత పాస్‌పోర్ట్ స్థానంలో కొత్త పాస్‌పోర్ట్ వివరాలు మూడుసార్లు సమర్పించానని తెలిపాడు. ఈ ప్రక్రియలో 48 గంటల పాటు అకౌంట్ డీయాక్టివేట్ అయ్యిందని వివరించాడు.

తాను హిందువునని, భారతీయుడినని, 130 దేశాలు తిరిగి కష్టపడి పనిచేశానని, ఎవరికీ అన్యాయం చేయలేదని స్పష్టం చేశాడు. పేదలకు రూ.80 లక్షలు దానం చేశానని, ప్రతిరోజూ ధర్మం పాటించే వ్యక్తిగా జీవిస్తున్నానని చెప్పుకొచ్చాడు. కరాటే కళ్యాణి తన వల్లే అకౌంట్ తొలగించబడిందని చెప్పిన కొద్ది గంటలకే అకౌంట్ మళ్లీ ప్రత్యక్షమవ్వడం నెటిజన్లలో చర్చకు దారితీసింది. ఇది కేవలం టెక్నికల్ ఇష్యూ లేదా తాత్కాలిక సెన్సార్ కారణంగా జరిగిందేమోనని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక మరోవైపు కరాటే కళ్యాణి కూడా అన్వేష్ అకౌంట్ తిరిగి యాక్టివ్ అయ్యిందని అంగీకరిస్తూ పోస్ట్ చేసింది. అయినప్పటికీ "మళ్లీ బ్లాక్ చేయిస్తాం.. అతని పొగరు ఇంకా దిగలేదు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. మొత్తానికి, ఈ ఘటనతో సోషల్ మీడియాలో మరోసారి సెలబ్రిటీ వివాదం హాట్ టాపిక్‌గా మారింది. తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయో చూడాలి.

Printed and Published, Editor & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com